క్లుప్తంగా

మొక్కలను సంరక్షించాలి



కామారెడ్డి రూరల్: హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీవో మలహరి సూచించారు. శుక్రవారం వాటరింగ్‌డేను పురస్కరించుకుని కామారెడ్డి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని మొక్కలకు నీళ్లు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవాళి మనుగడ మొక్కలపైనే ఆధారపడి ఉందని, ప్రతి ఒక్కరూ మొక్కలకు నీళ్లు పోస్తు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఏపీవో శ్రీనివాస్, టీఏ సాంబాజీ, సీనియర్ అసిస్టెంట్ రమేష్, లలిత, సత్యనారాయణ, తదితరులున్నారు.

చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాలలోని అంగన్‌వాడి కేంద్రాలలో చిన్నారులకు శుక్రవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మల్లయ్యపల్లి, సాతెల్లి, రేపల్లెవాడ గ్రామాలలోని అంగన్‌వాడి కేంద్రాలలోని చిన్నారులకు ఏఎన్‌ఎంలు ఆరోగ్య పరీక్షలు చేశారు. అంగన్‌వాడి కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు అంగన్‌వాడి టీచర్లు తెలిపారు.

వరి గడ్డి వితరణ



భిక్కనూరు: దక్షిణకాశీగా పేరొందిన భిక్కనూరు సిద్ధరామేశ్వరాలయంలోని కోడె దూడలకు పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన రైతు నీల లింగయ్య, ట్రాక్టర్ వరిగడ్డిని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పునర్‌నిర్మాణకమిటీ చైర్మన్ అందే మహేందర్‌రెడ్డి రైతు నీల లింగయ్యను అభినందించారు. రైతులు తమ పంట పొలాల్లో పండిన వరి గడ్డిని వృథా చేయకుండా సిద్ధరామేశ్వరాలయంలోని కోడె దూడలకు అందజేయాలని కోరారు.

మైసమ్మ ఆలయంలో భక్తుల పూజలు

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మైలారం గ్రామంలోని కొచ్చరి మైసమ్మ ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా శుక్రవారం భక్తులు అమ్మవారికి కుంకుమ అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు సౌకర్యాలను కల్పించారు.

'సర్వేలన్నీ కాంగ్రెస్‌కే అనుకూలం'




పిట్లం(జుక్కల్): కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మీకాంతరావ్ అత్యధిక మెజార్టీతో గెలుస్తున్నారని, రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయిగార్డెన్‌లో వారు మాట్లాడారు. సర్వేలన్ని కాంగ్రెస్ పార్టీకే అనుకూలంగా ఉన్నాయన్నారు. పార్టీ మైనార్టీ నాయకులు షేక్ నజీర్, మండల నాయకులు లక్ష్మీకాంతరావును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తోట లక్ష్మీకాంత్‌రావ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఆదరించిన, జుక్కల్ నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి నృత్యోత్సవంలో ప్రతిభ



నిజామాబాద్ సిటీ: బెంగళూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి నృత్యోత్సవంలో నిజామాబాద్ విజయ్ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. కూచిపూడి ఆర్ట్ అకాడమీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక దామోదరుడికి సమర్పించిన నృత్యనీరాజన కార్యక్రమం రవీంద్ర కళాక్షేత్రంలో వివిధ జిల్లాలోని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ పాఠశాలకు చెందిన జి వైభవీకృతి, సీహెచ్ సాన్వి పాల్గొని ప్రదర్శన ఇచ్చారు. విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత, కరస్పాండెంట్ వి ప్రభాదేవి విద్యార్థినులను అభినందించారు.

ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేయాలి



భిక్కనూరులో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

సాక్షి నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా పలు సంస్థల ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై శుక్రవారం అవగాహన కల్పించారు. అంతర్జాతీయ ఎయిడ్స్ నివారణ దినోత్సవంగా సందర్భంగా పలు కళాశాలలు, పాఠశాలల్లో ఎయిడ్స్ వ్యాధి గురించి అవగాహన పోటీలు నిర్వహించారు. గెలుపొందించిన వారికి బహుమతులు అందజేశారు. ఆస్పత్రుల్లో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎయిడ్స్ నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్యులు వివరించారు. ఎయిడ్స్ అంటించుకునే రోగమని, అంటువ్యాధి కాదనే విషయాన్ని తెలిపి వ్యాధి ఉన్నవారికి మనోధైర్యం ఇవ్వాలన్నారు. హెచ్ఐవీ నాలుగు రకాలుగా వ్యాపిస్తుందన్నారు. అసురక్షిత లైంగిక సంపర్కం, కలుషిత సిరంజీలు, రక్త మార్పిడి, వ్యాధి సోకిన తల్లి గర్భంలో ఉన్న పుట్టబోయే పిల్లలకు ఈ వ్యాధి సంక్రమిస్తుందని వివరించారు. సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాన్సువాడ ఏరియా ఆస్పత్రి, బిచ్కుంద సీహెచ్‌సీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. భిక్కనూరు, ఎల్లారెడ్డిలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు.



సదాశివనగర్‌లో అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారిణి అస్మ అస్రీన్



బిచ్కుందలో మాట్లాడుతున్న డాక్టర్ ఉమాకాంత్



బాన్సువాడ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ శ్రీనివాస్ ప్రసాదును సన్మానిస్తున్న సిబ్బంది



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్



అవగాహన కల్పిస్తున్న అమృత రాజేందర్

శబరిమలకు పాదయాత్రగా తరలిన భక్తులు



కామారెడ్డి నుంచి శబరిమల బయలుదేరుతున్న అయ్యప్ప మాలధారులు



బాన్సువాడలో పాదయాత్రను ప్రారంభిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

సాక్షి నెట్‌వర్క్ : కేరళ రాష్ట్రంలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయాన్ని దర్శించుకునేందుకు శుక్రవారం జిల్లా నుంచి భారీ సంఖ్యలో అయ్యప్ప మాలధారణ స్వాములు బయలుదేరారు. చాలా మంది అయ్యప్పస్వాములు 41 రోజుల పాటు పాదయాత్ర చేసి అక్కడికి చేరుకోనున్నారు. పాదయాత్రను బాన్సువాడలో అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ముఖ్యంగా రాజంపేట, ఎల్లారెడ్డి, బాన్సువాడ, కామారెడ్డి నుంచి అయ్యప్పస్వాములు బయలుదేరి వెళ్లారు. అంతకుముందు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.



ఎల్లారెడ్డి నుంచి..



రాజంపేట నుంచి..

పోలీస్ కిష్టయ్యకు ఘన నివాళులు



పిట్లంలో ముదిరాజ్ సంఘం సభ్యుల నివాళులు

సాక్షి నెట్‌వర్క్ : తెలంగాణ అమరవీరుడు, కానిస్టేబుల్ కృష్ణయ్య వర్ధంతిని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాలో పలు చోట్ల నిర్వహించారు. కిష్టయ్య చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ.. పోలీస్ కిష్టయ్య త్యాగం తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిందని, తెలంగాణ ఉద్యమ మలిదశలో ప్రాణత్యాగం చేసిన పోలీస్, కృష్ణయ్య అని గుర్తు చేశారు. కిష్టయ్య జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్‌ల తరపున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముదిరాజ్‌లను బీసీ–డి నుండి ఏ లోకి మార్చాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేసి పాలకులకు తగిన బుద్ధి చెబుతామన్నారు.



జిల్లా కేంద్రంలో.. ముదిరాజ్‌లు



పెద్దకొడప్‌గల్‌లో..



కాటేపల్లిలో మాట్లాడుతున్న జగన్మోహన్ ముదిరాజ్

వరి నాట్లకు తుకం సిద్ధం



నస్రుల్లాబాద్‌లో సిద్ధం చేసిన తుకం మడి

మండలంలో ముందస్తు వరి నాట్లకు తుకం మడులను రైతులు సిద్ధం చేశారు. బోర్ల వద్ద ఉన్న పంట పొలాలు మాత్రమే కాకుండా నిజాంసాగర్ కాలువ కింద ఉన్న వారు సైతం నీరు అందడంతో తుకం మడులను సిద్ధంగా ఉంచారు. – నస్రుల్లాబాద్

కామారెడ్డిలో 75.58శాతం ఓటింగ్



కామారెడ్డి క్రైం: అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గం పరిధిలో 75.58 శాతం ఓటింగ్ నమోదైంది. మొత్తం 266 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2,52,460 ఓటర్లు ఉన్నారు. 1,90,811 ఓట్లు పోలయ్యాయి. వీటిలో 1,00,866 మంది పురుషులు, 89,936 మహిళలు, 9 మంది ఇతరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణ పరిధిలో 61,071, రూరల్‌లో 14,702, భిక్కనూరులో 32,539, బీబీపేటలో 17,898, దోమకొండలో 19,387, మాచారెడ్డిలో 15,030, పాల్వంచ మండలంలో 14,105, రాజంపేట్ మండలంలో 7,819, రామారెడ్డి మండల పరిధిలో 8,260 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు లెక్కలు తేల్చారు.

జుక్కల్‌లో పెరిగిన పోలింగ్

- మొత్తం ఓట్లు 1,99,962
- పోలైన ఓట్లు 1,63,569
- 81.80 శాతం పోలింగ్ నమోదు

మద్నూర్(జుక్కల్): జుక్కల్ నియోజకవర్గంలో 81.80 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మను చౌదరి శుక్రవారం వెల్లడించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో మొత్తం 1,99,962 మంది ఓటర్లు ఉండగా అందులో 1,63,569 ఓట్లు పోలయ్యాయని పేర్కొన్నారు. ఇందులో మహిళా ఓటర్లు మొత్తం 1,01,317 మంది ఉండగా 81,995 మంది ఓటును వినియోగించుకున్నారని, పురుష ఓటర్లు మొత్తం 98,635 మంది ఉండగా 81,574 మంది వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో అత్యధికంగా పెద్దకొడప్‌గల్‌లో 86.28 పోలింగ్ నమోదవగా, అత్యల్పంగా బిచ్కుందలో 79.54 శాతం పోలింగ్ జరిగింది.

మండలాల వారీగా జుక్కల్ నియోజకవర్గంలో పోలైన ఓట్లు

మండలం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పురుష ఓట్లు	మహిళ ఓట్లు	పోలింగ్ శాతం
పెద్దకొడప్‌గల్	15,923	13,739	6,974	6,765	86.28
నిజాంసాగర్	27,635	23,706	11,313	12,393	85.78
పిట్లం	33,982	28,424	13,971	14,453	83.64
డోంగ్లీ	14,313	11,493	5,843	5,650	80.30
మద్నూర్	31,241	25,022	12,614	12,408	80.09
బిచ్కుంద	40,015	31,872	15,867	16,005	79.65
జుక్కల్	36,853	29,313	14,992	14,321	79.54

ఎల్లారెడ్డిలో 83.17 శాతం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): నియోజకవర్గ పరిధిలో 1,14,181 మంది మహిళలు, 1,06,341 మంది పురుషులు, ఇతరులు 3 చొప్పున మొత్తం 2,20,531 మంది ఓటర్లుండగా వారిలో 96,202 మంది మహిళలు, 87,212 మంది పురుషులు మొత్తం 1,83,414 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 83.17 శాతం పోలింగ్ నమోదైంది. ఎల్లారెడ్డి మండలంలోని మల్లయ్యపల్లిలో అత్యధికంగా 94.69 శాతం, ఎల్లారెడ్డి పట్టణంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో అత్యల్పంగా 63.66శాతం పోలింగ్ నమోదైంది.

అత్యధికంగా నాగిరెడ్డిపేట..

ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి గురువారం జరిగిన ఎన్నికలలో నియోజకవర్గ పరిధిలోని నాగిరెడ్డిపేట మండలంలో అత్యధికంగా 87.77శాతం, అత్యల్పంగా రామారెడ్డి మండలంలో 78.49 శాతం పోలింగ్ నమోదైంది. దీంతోపాటు గాంధారి మండలంలో 83.95శాతం, సదాశివనగర్ మండలంలో 80.36 శాతం, తాడ్వాయి మండలంలో 83.86 శాతం, రాజంపేట మండలంలో 81.59 శాతం, లింగంపేట మండలంలో 83.79 శాతం, ఎల్లారెడ్డి మండలంలో 83.22 శాతం పోలింగ్ నమోదైంది.

భిక్కనూరులో 84.76 శాతం పోలింగ్

భిక్కనూరు: మండలంలోని 18 గ్రామాల్లో 44 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 38,391 మంది ఓటర్లు ఉండగా 32,539 ఓట్లు పోలయ్యాయి. మండలంలో 84.76 శాతం పోలింగ్ నమోదైంది. గుర్జకుంటలో అత్యధికంగా 95.61శాతం పోలింగ్ జరుగగా పెద్దమల్లారెడ్డిలో 80.78శాతం ఓటింగ్ జరిగింది.

సదాశివనగర్‌లో 80.36 శాతం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలో 80.36 శాతం పోలింగ్ జరిగినట్లు తహసీల్దార్ హిమబిందు తెలిపారు. 32,569 ఓటర్లు ఉండగా అందులో 26,172 ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.

గ్రామం	ఓటర్లు	పోలైనవి	ర్యాగట్లపల్లి	621	553	కాచాపూర్	2685	2326
భిక్కనూరు	9,043	7,206	బస్వాపూర్	3259	2741	జంగంపల్లి	4410	3694
రామేశ్వర్‌పల్లి	2,138	1,876	పెద్దమల్లారెడ్డి	4829	3901	లక్ష్మీదేవునిపల్లి	615	559
అంతంపల్లి	1,012	906	కంచర్ల	1237	1093	అయ్యవారిపల్లి	377	333
తిప్పాపూర్	2847	2482	మల్లుపల్లి	1011	916	శ్రీసిద్ధరామేశ్వరనగర్	671	603
మోటాట్‌పల్లి	463	411	భాగీర్తిపల్లి	1608	1502	మొత్తం	38931	32539
గుర్జకుంట	456	436	ఇసన్నపల్లి	1115	1001			

బాన్సువాడలో తగ్గిన పోలింగ్ శాతం

- 2018లో 83.78 శాతం.. ప్రస్తుతం 81.29 శాతం ఓటింగ్



బాన్సువాడ : బాన్సువాడ నియోజకవర్గంలో ఆయా మండలాల్లో 2018 ఎన్నికలను పోలిస్తే ఓటింగ్ శాతం కాస్త తగ్గింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 83.78 శాతం ఓట్లు పోలవగా ప్రస్తుతం 81.29 శాతం ఓటింగ్ జరిగింది. పోతంగల్ మండలంలో 21,352 ఓట్లకు గాను 17,494 ఓట్లు పోలయ్యాయి. కోటగిరిలో 18,580 ఓట్లకు గాను 14,799 ఓట్లు, రుద్రూర్‌లో 17,122 ఓట్లుంటే 14,330 ఓట్లు, మోస్రాలో 10,323 ఓట్లకు గాను 8,373 ఓట్లు పోలయ్యాయి. చందూర్‌లో 8,497 ఓట్లు ఉంటే 6,966 ఓట్లు, వర్నిలో 25,827 ఓట్లు ఉంటే 21,561 ఓట్లు, నస్రుల్లాబాద్ మండలంలో 21,181 ఓట్లు ఉంటే 17,714 ఓట్లు, బీర్కూర్‌లో 19,622 ఓట్లు ఉంటే 16,060 ఓట్లు, బాన్సువాడ రూరల్‌లో 30,548 ఓట్లు ఉంటే 24,978 ఓట్లు, బాన్సువాడ మున్సిపాలిటీలో 22,139 ఓట్లు ఉంటే 16,388 ఓట్లు పోలయ్యాయి. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 1,95,191 ఓట్లకు గాను 1,58,663 ఓట్లు పోలయ్యాయి.